శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

శ్రీమల్లికార్జునస్వామికి లక్ష బిల్వార్చన

బుచ్చి నవంబర్ 30 ప్రభాతవార్త కార్తీక మాసం పురస్కరించుకొని జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో శ్రీమల్లికార్జునస్వామి వారికి బిల్వపత్రం, ఉసిరికాకులతో లక్ష బిల్వార్చన అమ్మవారికి నవవర్ణపూజలు,గణపతిస్వామికి సుబ్రహ్మణ్యం స్వామి కి అభిషేకలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి కోసూరు సుబ్రహ్మణ్యం సుబ్బమ్మ దంపతులు, కాంచనమ్మ ఉభయకర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ విరుపాక్షుల గిరికృష్ణా పర్యవేక్షించారు.

11న సామూహిక సత్యనారాయణ వ్రతం

బిట్రగుంట, నవంబరు 30 ప్రభాతవార్త మండల కేంద్రమైన బోగోలులోని స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో ఈ నెల 11వ తేదిన కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, వనభోజనాలు నిర్వహించబడతాయని ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఆనంద్‌సాగర్ తెలిపారు. కావున భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

జాతీయ స్థాయి పోటీలకు జేబీఆర్ విద్యార్థి

కోవూరు, నవంబరు30 ప్రభాతవార్త :కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఏ. సాత్విక్ ఇటీవల మన్నెం జిల్లా పార్వతిపురం మండలం జోగిపేట గ్రామంలో జరిగిన 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో ఆర్చరీ విభాగంలో అండర్-17లో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు మన రాష్ట్రం నుంచి ఎంపికయ్యాడు. ఈ మేరకు గురువారం పాఠశాలలో సాత్విక్ అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యార్థి ఆర్చరీ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం కోవూరుకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తిని కనబరిచి జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి సాత్విక్ ఆర్చరీ విభాగంలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై తమ పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారన్నారు. మండల విద్యాశాఖ అధికారి రహీమ్ మాట్లాడుతూ ఇటువంటి క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసిన ఆర్చరీ కోచ్ శ్రీ భరద్వాజ్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీఏ షరీఫ్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సునీల్, తదితరులు ఉన్నారు.

గ్రూపు-2 శిక్షణకు డిసెంబర్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలి

నెల్లూరు టౌన్, నవంబర్ 30, ప్రభాతవార్త నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు గ్రూపు-2లో శిక్షణ పొందేందుకు డిసెంబర్ నెల 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సమగ్ర గిరిజన అభివృద్ధి(యానాదులు)నెల్లూరు ప్రాజెక్టు అధికారిణి డాక్టర్ మందా రాణి తెలిపారు. సంచాలకులు, గిరిజన సంక్షేమ వాఖ, ఆంధ్రప్రదేశ్ గిరిజన, సంక్షేమ శాఖ సంచాలకులు ఆదేశాల మేరకు నెల్లూరు ఐటీడీఏ(యానాదులు), కార్యాలయపు ప్రాజెక్టు పరిధిలోని నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాలోని నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు తిరుపతి పట్టణంలోని ప్రముఖ పేరెన్నిక గల కోచింగ్ సెంటర్ ద్వారా గ్రూపు-2 నందు ఉచిత భోజన వసతితో కూడిన కోచింగ్‌ను ఏర్పాటు చేయడమైనది, కావున పైన తెల్పిన జిల్లాలోని గ్రూపు-2 నందు కోచింగ్ తీసుకొనుటకు ఆసక్తి గల్గి, ఏదేని డిగ్రీ విద్యార్హత కలిగిన నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు డిసెంబర్ 5వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఆయా జిల్లాలోని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, డీఎస్‌టీ డబ్ల్యూ, ఈవో కార్యాలయంలో విద్యార్హత, కులదృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, నకలును జతపరిచి దరఖాస్తులను చేసుకోవాల్సిందిగా సమర్పించాల్సిందిగా సూచించారు. పూర్తి సమాచారం లేదా ఇతర వివరాలకు ఎం.బాలాజీ, సెంటర్ మేనేజర్, వైటీసీ, మొబైల్ నెంబరు 8187899877ను సంప్రదించి తెలుసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు.

మండలస్థాయిలో ప్రత్యేక సెల్ ఏర్పాటు

నెల్లూరు అర్బన్,నవంబర్30,ప్రభాతవార్త జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాలు,తుఫాన్లను దృష్టిలో పెట్టుకుని దోమలు ప్రభలకుండా గ్రామాల్లో ప్రజలు అంటువ్యాధుల భారిన పడకుండా జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించుటకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసినట్లు డిపిఓ సుస్మితరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.మండలస్థాయిలో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేస్తూ దాని నిర్వహణ బాధ్యతలు విస్తరణాధికారి(పిఆర్ అండ్ ఆర్‌డి) లకు అప్పగించడంతోపాటు వారిని మండల కోఆర్డినేటర్లుగా నియమించడమైంది.వీరు అన్ని గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు,సర్పంచులు,వైద్యశాఖ సిబ్బంది,సచివాలయ సిబ్బందిని,ఇతర అధికారులను సమన్వయం చేసుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో విసృత పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారని డిపిఓ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించబడతాయి.అందులో భాగంగా తాగునీరు వనరులను కలుషితం కాకుండా స్వచ్ఛమైన తాగునీటి సరఫరా చేసేలా చూడటం,దోమల నివారణ చర్యలు చేపట్టడం,అంటువ్యాధులు ప్రభలకుండా చూడటంతోపాటు గ్రామస్తుల నుండి ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పరిష్కరించాలన్నారు.అధిక వర్షాలకు పడే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల వారిని అప్రమత్తం చేయడం,మండలస్థాయి కోఆర్డినేటర్లు 24'/7 గ్రామస్తులకు అందుబాటులో ఉండేలా ఈ సెల్ ఏర్పాటు చేయడం జరిగింది.

2,3వ తేదీల్లో ఎన్నికల స్పెషల్ క్యాంపెయిన్

తోటపల్లిగూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త తోటపల్లిగూడూరు మండల తహశీల్దార్ లావణ్య గురువారం ఓటర్ల జాబితా విషయమై మీడియాతో మాట్లాడారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు డిసెంబరు 2,3వ తేదీల్లో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. ఈ క్యాంపు ద్వారా అభ్యర్థనలు, అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువతీ, యువకులు వారు ఓటర్ జాబితాలో చేరాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలో నూరుశాతం అర్హులైన ఓటర్లు నమోదై ఉండాలన్న లక్ష్యంతో భారత ఎన్నికల కమీషన్ ఆదేశాలను ఆదేశాలను పటిష్టంగా అమలు చేసేందుకు సహకరించాలని తహశీల్దార్ కోరారు.

జాతీయ నూతన విద్యావిధానాన్ని రద్దుచేయాలి

నెల్లూరు,నవంబరు30 ప్రభాతవార్త-విద్య దేశంలో నరేంద్ర మెదీ ప్రభుత్వం ఏకపక్షంగా అములు చేస్తున్న జాతీయ నూతన విదా యవిధానాన్ని తక్షనం రద్దుచేయ్యాలని ప్రగతిశీల విద్యార్థిసంఘం(సిఎస్‌యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి షఫియుల్లా పేర్కొన్నారు. గురువారం నగరంలో జరిగిన పిఎస్‌యూ రెండవ రాష్ట్రమహాసభల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రం ఏకపక్షంగా అమలు చేస్తున్న నూతన విద్యావిధానంతో విదా యార్థులు వారి వారి హక్కులను కోల్పోవాల్సి వస్తుందన్నారు. విద్య కార్పోరేట్ శక్తుల చేతులోకి వెల్లకుండా, విద్యాసంస్థల్లో ఆర్ఎస్ఎస్,సంఘపరివార్ వంటి మతోన్మాద శక్తులు చొరపడకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నూతన విద్యా విదానంతో ప్రభుత్వ పాటశాలలు మూతపడే స్థాయికి చేరుకున్నాయని, ఇదే గనక జరిగితే మద్యతరగతి వారి పరిస్థితి అగమ్య గోచరంగా తయారౌతుందన్నారు. అలాగే రాష్ట్రంలో కూడా వైకాపా ప్రభుత్వ హయాంలో అనేక ఇబ్బందులు ఎదురు అవుతన్నాయన్నారు. జగనన్న విద్యాదీవెన కు జాయింట్ అకౌంట్ ని తీసుకురావటంతో వేలమంది స్కాలర్‌షిప్ పొందలేకపోయ్యారన్నారు. అలాగే ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన జగన్ నేడు వాటిని అమలు చేయటంలో విఫలమైయ్యారన్నారు. అనంరతం 13మందితో కూడిన నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోవటం జరిగింది ఈ కార్యక్రమంలో సురేష్,నరేంద్ర, నాగేంద్ర, వెంకటేశ్వర్లు, చంద్ర పాల్గొన్నారు.

అల్పపీడన ద్రోణి దృష్ట్యా అప్రమత్తంగా ఉండండి

బిట్రగుంట, నవంబరు 30 ప్రభాతవార్త బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి దృష్ట్యా తుఫాన్‌గా మారే అవకాశం వుందని తీర ప్రాంతంలో మత్స్యకారులు అప్రమత్తంగా వుండాలని మండల తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్ తెలిపారు. అల్పపీడన దృష్ట్యా ఈ నెల 2వ తేది నుండి 5వ తేది వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం వుందని అలాగే గాలుల తీవ్రత కూడా ఎక్కువుగా వుండే అవకాశం వున్నందున మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు.

భూ పంపిణీ చారిత్రాత్మక ఘట్టం

మనుబోలు,నవంబర్ 30,ప్రభాతవార్త : స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 75 సంవత్సరాల్లో పేదవాడికి గతంలో ఏ ముఖ్యమంత్రి భూ పంపిణీ చేయలేదని ,వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే పేదలకు భూ పంపిణీ కి శ్రీకారం చుట్టారనీ రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,వుడ్ ప్రాసెసింగ్ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.స్థానిక సిపిఆర్ కళ్యాణమండపంలో గురువారం ఉదయం భూ సమస్యలు పరిష్కారం పేరుతో అసైన్‌మెంట్ భూముల పంపిణీ కార్యక్రమములో ఆయన పాల్గొని మాట్లాడారు.మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 859 కుటుంబాలకు 1027 ఎకరాలు అసైన్‌మెంట్ ఆమోదం పొంది, 643 మంది రైతులకు 746 ఎకరాలు సర్వ హక్కులు కల్పిస్తు,పట్టాలు పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం వల్ల పేదవాడికి పట్టాలు పంచగలిగామని తెలిపారు. జిల్లాలో 6500 ఎకరాలు 5517 కుటుంబాలకు పంపిణీ చేస్తే ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలో 4471 మందికి 5073 ఎకరాలను అంటే నాలుగురెట్లు అధికంగా పంపిణీ చేశామని గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.ఇది కలెక్టర్,జాయింట్ కలెక్టర్, అడిషనల్ సిఎస్,తహశీల్దార్,రెవిన్యూసిబ్బంది వలనే సాధ్య మైందనీ చెప్పారు. మనుబోలు మండలంలోనే 1200 ఎకరాలు అంటే 240 కోట్ల రూపాయల విలువైన భూమిని పేదవాడికి ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికి, తమ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కి చెందుతుందని గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. కొమ్మలపూడి గ్రామానికి చెందిన 70 మంది గిరిజనులకు 30 ఎకరాలు జాతీయ రహదారి ప్రక్కన భూమిని పంపిణీ చేశామని,దీని విలువ 60 కోట్ల రూపాయలు చేస్తుందని మంత్రి చెప్పారు .వర్షాలు పడకుండా పోలాలు ఎండితే సంతోషించే వ్యక్తి సోమిరెడ్డి అని విమర్శించారు. ముఖ్యమంత్రిని అడిగిన వెంటనే తెలుగుగంగ జలాలను కండలేరుకు విడుదల చేశారని కృతజ్ఞతలు తెలిపారు.ఇంత పెద్ద ఎత్తున భూ పంపిణీ జరగడం మొదటిసారి కావడంతో పట్టాలు తీసుకున్న పేదల కుటుంబాల్లో ఆనందం వెల్లువిరిసింది. తహశీల్దార్ శివకృష్ణయ్య ,అడిషనల్ సిఎస్ లక్ష్మినారాయణ,ఎంపిపి గుండాల వజ్రమ్మ, సోసైటి అధ్యక్షుడు మారంరెడ్డి ప్రదిప్‌రెడ్డి ,మండల కన్వీనర్‌బి.హరిగోపాల్‌రెడ్డి ,నాయకులు సిహెచ్.అజయ్‌కుమార్ రెడ్డి,ముంగర రవిందర్‌రెడ్డి, గుండాల ఆదినారాయణ,మల్లికార్జునరెడ్డి,నెట్‌క్యాప్ డైరెక్టర్‌దాసరి భాస్కర్‌గౌడ్,నారపురెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, సురేందర్‌రెడ్డి,మన్నేమాల సుధీర్‌రెడ్డి ,సర్పంచ్‌లు వేణుగోపాల్, ఏడు కొండలు, ఎంపిటిసి గుండాలశిరిషా, సూరపనేనికిషోర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఒక తాళంతో 22 మోటార్ బైకులు చోరీ

నెల్లూరు క్రైమ్, నవంబర్ 30, ప్రభాతవార్త నెల్లూరు నగరంతో పాటు తిరుపతి జిల్లాలో ఇంటి బయట పార్కింగ్ చేసిన వాహనాలను చాకచక్యంగా దొంగతనం చేసి వాటిని అమ్ముకుని జల్సాలు చేసుకుంటున్న ఘరానా నేరస్తుడిని అరెస్టు చేసిన సందర్భంగా ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం తమ్మినపట్నం గ్రామానికి చెందిన నెల్లిపూడి మల్లిఖార్జున్(35) నెల్లూరు రూరల్ ప్రాంతంలోని వైఎస్ నగర్‌లో నివసిస్తూ రైల్వే స్టేషన్‌లో, సినిమా హాలు, ఆసుపత్రులు బయట పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను మారుతాళాలతో దొంగిలించి వాటిని ఐదు నుండి పది వేలకి అమ్ముకొని జల్సాలు చేస్తున్నట్లు తెలిపారు. గత కొంతకాలంగా ద్విచక్ర వాహనాలు దొంగిలించబడడంతో ఒక ప్రత్యేక బృందంగా పోలీసులు ఏర్పడి జిల్లా క్రైమ్ అడిషనల్ ఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి నేతృత్వంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌రావు తన సిబ్బందితో కలిసి ముద్దాయిని అరెస్టు చేసి అతను ఇచ్చిన సమాచారం మేరకు 20 కేసుల్లో దొంగిలించబడిన 22 మోటారు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాటి విలువ సుమారు రూ.10,44000 ఉంటుందని తెలిపారు. ఈ ఘరానా నేరస్తుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన రూరల్ పోలీసు స్టేషన్ సిబ్బంది సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌రావు, కానిస్టేబుల్ ఆదినారాయణ, వేణుగోపాల్, ప్రసాద్, శ్రీనివాసులు, ముని కిషోర్, మల్లిఖార్జున్ తదితరులను జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

వైకాపా పాలనలో అవినీతి కేంద్రీకరణ,అబివృద్ధి వికేంద్రీకరణ

నెల్లూరు,నవంబరు30 ప్రభాతవార్త-విద్య రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అవినీతి కేంద్రీ కరణ జరిగిందని, రాష్ట్ర అభివృద్ధి మాత్రం వికేంద్రీకరణ పేరుతో విచ్ఛినమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ పేర్కొన్నారు. నెల్లూరు నగరానికి విచ్చేసిన ఆయన గురువారం నగరంలోని స్థానిక సంతపేట సిపిఐ జిల్లా ప్రధాన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇసుక అక్రమ రవాణా, మద్యం, మైనింగ్ తదితర అవినీతితో తాడేపల్లి ప్యాలెస్‌లో అవితీని కేంద్రీకరణ జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి మాత్రం వికేంద్రీకరణ పేరుతో చిన్నాబిన్నమైందన్నారు. రాష్ట్రం విడిపోయి ఇని ఏళ్లు గడుస్తున్నా రాజధాని లేని రాష్ట్రంగా ఆ ంధ్రా మిగిలిపోవడానికి ముఖ్యమంత్రి జగన్ అనాలోచిన నిర్ణయాలే కారణమన్నారు. రాష్ట్రంలో మున్సిపాలిటీల్లో లైట్ల దగ్గరనుండి చెత్తను సేకరించే ట్రాక్టర్ల వరకు ప్రతి కాంట్రాక్టర్ వద్దనుండి అవినీతి సొమ్ము తాడేపల్లి ప్యాలెస్ కు చేరుతుందన్నారు. నాడు ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో ముఖ్యమంత్రి జగన్ రాజధాని విషయంలో నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించి నేడు అమరావతిని నాశనం చేసేందుకు పూనుకోవటం దారుణమన్నారు. ప్రజధనాన్ని దుర్వినియోగం చేస్తూ 450కోట్లతో రుషికొండలో విలాసవంతమైన ప్యాలెస్‌లను ఏర్పాటుచేయటం వ్యర్థమని దుయ్యబట్టారు. రాష్ట్రంలో సరైన వర్షాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులను నానా ఇబ్బందులు పడుతుంటే ముఖ్యంత్రి ఆర్భాగాలకుపోయి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి రాజధానిని విశాఖకు తరలిస్తున్నారన్న వార్తలు ప్రతికల్లో వచ్చామని వాటిని సుమోటోగా స్వీకరించి కోర్టులు విచారించాలన్నారు. తెలంగానాతో సహా ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో బిజేతీ ఓటమితద్యమని జోస్యం చెప్పారు. దేశాన్ని కాపాడుకునేందుకు ఓ వినూత్న కూటమి అవసరమని, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఈ కూటమిలో ఉండాలని కోరారు. అలాగే రానున్నఎన్నికల్లో వైకాపా, బిజేపీలను ఇంటికి పంపేందుకు అన్నీ పార్టీలతో తాము కలిసి పోరాడేందుకు సిద్దంగా ఉన్నామని ఆయన స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, నాయకులు సిరాజ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భూ పట్టాభిషేకం

ఆత్మకూరు, నవంబర్30,ప్రభాతవార్త : సుదీర్ఘకాలంగా సొంత భూమి లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు పేదలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం భూమిని అర్హత కలిగిన రైతులకు డిపట్టాలు అందజేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఆత్మకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి రెవెవన్యూ అధికారులతో నిర్వహించిన పలు దపాల సమీక్షలో భూమి లేని నిరుపేద రైతులను గుర్తించి వారికి భూములు అంజదేయాలని చేసిన సూచనలతో నియోజకవర్గంలో తొలి విడత ఐదు మండలాల్లో 385 మంది ఇఅర్హులైన రైతులను గుర్తించి వారికి 462ఎకరాల్లో ని భూములకు పట్టాలను అందజేసేందుకు శ్రీకారం చుట్టారు. ఆర్థికంగా అన్నదాతలు పైచేయి సాధించేలా చూడాలనేముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి సంకల్పానికి ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ అధికార యంత్రాంగం పనితీరు వెరసి ఆత్మకూరు నియోజకవర్గంలో ఇంత భారీ స్థాయిలో భూములకు పట్టాలు అందించారు. నియోజకవర్గంలోని అనంతసాగరం మండలంలో 92మంది రైతులకు 106.34 ఎకరాలు, మర్రిపాడు మండలంలో 15మందికి 23.60ఎకరాలు, ఆత్మకూరు మండలంలో 41మందికి 53 ఎకరాలు, చేజర్ల మండలంలో 230మందికి 267.18 ఎకరాలు, ఏఎస్‌పేట మండలంలో 7మందికి 11.88 ఎకరాల్లో అసైన్‌మెంట్ భూములకు పట్టాలు మంజూరు చేయనున్నారు. త్వరలోనే రెండవ విడతలో మరింతమంది భూమిలేని రైతులను గుర్తించి వారికి అసైన్‌మెంట్ పట్టాలను అందజేయనున్నారు. ఎన్నో దశాబ్దాలుగా భూమిపై సాగుచేసుకుంటున్నప్పటికీ ఏ ప్రభుత్వం చేయని విధంగా వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యేమేకపాటి విక్రమ్‌రెడ్డి లు తమ భూములకు పట్టాలు మంజూరు చేయించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపారు. రైతు పక్షపాతిగా ప్రభుత్వం ఇప్పటికే అందరి మన్ననలు పొందిందన్నారు. చుక్కల భూముల సమస్యలను పరిష్కరించడం , అసైన్‌మెంట్ భూములు, సాదాబైనామా భూములు క్రమబద్ధీకరణలతో పాటు దశాబ్ద కాలం అనంతరం భూ పంపిణీ చేస్తుండడంతో రైతు సంక్షేమ ప్రభుత్వానికి తోడుగా నిలిచేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధమన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

అనుమసముద్రంపేట,నవంబర్30,ప్రభాతవార్త : సచివాలయ సిబ్బంది తమ పనితీరును మెరుగుపరచుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అమలు చేసే పథకాలు అర్హులైన వారికి అందజేయాలని నెల్లూరుజిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి బి.చిరంజీవి తెలిపారు. గురువారం మండల పరిధిలోని జమ్మవరం సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల పోస్టర్లను ఆయన పరిశీలించారు. అనంతరం కార్యాలయ రికార్డులను పరిశీలించారు. సచివాలయం ద్వారా ప్రజలకు అందించే మందులను పరిశీలించి ఎఎన్ఎం ద్వారా బిపి పరిక్షించుకొనిపనితీరును పరిశీలించారు. ఇ సర్వీసులను పరిశీలించి ఎప్పటికప్పుడు సర్వీసు రుసుంను ప్రభుత్వానికి జమ చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరి, ఎఎన్ఎం సింధూర, డిజిటల్ అసిస్టెంట్ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలు పరిశీలన

వరికుంటపాడు,నవంబర్ 30,ప్రభాతవార్త : గత కొద్ది రోజులుగా మండలంలో కురుస్తున్న అకాల వర్షానికి పలు పంటలు నీట మునిగి దెబ్బతినడంతో ఆయా పంటలను శుక్రవారం వ్యవసాయ శాఖ సిబ్బంది పరిశీలించి,వివరాలను సేకరించారు.

విరువూరు ఆర్‌బికె పరిధిలో సాగులో ఉన్న వరిపంటను విఎఎ శారద పరిశీలించి,నష్టం వివరాలను నమోదు చేసి, రైతులకు సూచనలు అందించారు.అలాగే కాంచెరువు ఆర్‌బికె పరిధిలో ఇస్కపల్లి గ్రామంలో పంటలను విఎఎ మిట్టా ఆదిత్య పరిశీలించి,వివరాలను సేకరించారు.జి.కొండారెడ్డిపల్లి ఆర్‌బికె పరిధిలో విఎఎ హరినాథ్ కోత దశలో ఉన్న వరి పైరు వర్షానికి నేలకు వరగడంతో పంటను పరిశీలించి,నష్టం వివరాలను నమోదు చేసి,రైతులకు సూచనలు చేశారు. తూర్పు బోయమడుగుల ఆర్‌బికె పరిధిలో విఎఎ షాజియా వరిపంటను పరిశీలించి,పంట నష్టం వివరాలను సేకరించారు.మండలంలో పలు ఆర్‌బికె పరిధిలో విఎఎలు సేకరించిన పంట నష్టం వివరాలను ఉన్నతాధికారులకు పంపడం జరగుతుందనీ మండల వ్యవసాయాధికారి వి.రవికుమార్ తెలిపారు.

గాంధీజనసంఘంలో సివిల్‌రైట్స్‌డే

సంగం నవంబర్ 30 ప్రభాతవార్త సంగం మండలం గాంధీజనసంఘం గ్రామంలో సివిల్‌రైట్స్‌డే కార్యక్రమాన్ని నిర్వమించారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు నాగరాజు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలని, చట్టాల గురించి తెలుసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమపథకాల గురించి తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకోని రావాలని ప్రశ్నించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులున్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

సీతారామపురం నవంబర్ 30 ప్రభాతవార్త మండలంలోని ఉపాధ్యాయులందరు విద్యాబోధనలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించాలని ఆదిశగా ప్రభుత్వ పాఠశాలలు నడవాలని ఎంఇఒ మస్తాన్‌వలి పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతు విద్యార్థులకు గుణాత్మక విద్యను సుస్థిర అభివృద్ధి అందించే పేదరిక నిర్మూలన జరగాలని విద్యార్థులలో సామర్థ్యాలను పొంపెందించుటకు ఉపాధ్యాయులలో ఎక్కడ అలసత్వం ప్రదర్శించవద్దని అన్నారు. వర్క్ బుక్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, కార్యదర్శి రామకృష్ణ రాజు, ఉపాధ్యాయులు కలివెల రవి, ప్రమీలా ,జాకీర్‌హుసేన్, ఏడుకొండలు, బాలకృష్ణారెడ్డిలను సన్మానించారు.

విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహనా సదస్సు

మర్రిపాడు, నవంబర్30, ప్రభాతవార్త :ఆంధ్రప్రదేశ్ సివిల్‌సప్లై వారి ఆదేశాల మేరకు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సత్ప్రవర్తన , విద్యార్థుల సామాజిక స్పృహఅనే విషయాలపై గురువారం అవగాహనా సదస్సును నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కన్జూమర్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం స్టేట్ కమిటీ పిలుపు మేరకు మర్రిపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో జిలా ఆల పరిషత్ ఉన్నతపాఠశాలలో అవగాహనా సదస్సును నర్విహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేట్ ప్రెసిడెంట్‌తిరుపాలు హాజంయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ప్రవర్తనతో నడుచుకోవాలని బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచిఇ పేరు తెచ్చి పెట్టాలన్నారు. వినియోగదారులు ప్రతి వస్తువు కొనేటప్పుడు బిలుల్ల తీసుకోకవాలన్నారు. మోసపోకూడదన్నారు. ఈకార్యక్రమంలోల మండల విద్యాశాఖాధికారి ధనలక్ష్మి , హెడ్మాస్టర్ పద్మలత, కస్తూరీభాగాంధీ విద్యాలయల ఉపాధ్యాయులు కళ్యాణి, రాజేంద్ర టీచర్ , వెలుగు ఆఫీస్ సిబ్బంది , ఆంధ్రప్రదేశ్ కన్జూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం మండల అధ్యక్షుడు దండు జాన్సన్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తల రత్నయ్య, సెక్రటరీ సయ్యద్‌కరిముల్లా, స్కూల్ ఉపాధ్యాయులలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడే శాఖవరంలో జగనెందుకు కార్యక్రమం

వలేటివారిపాలెం నవంబరు 30, ప్రభాతవార్త డిశంబరు 1వతేదీన అనగా శుక్రవారం మండలంలోని నూకవరం గ్రామంలో "ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే" అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి సూచనలమేరకు సాయంకాలం 3గం॥లకు నిర్వహించే ఈ కార్యక్రమంలో అధికారులు, ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ భారతిలతోపాటు ప్రజాప్రతినిదులు పాల్గొంటారని ఆయన తెలిపారు. కావున గృహసారధులు, వాలంటీర్లు, సచివాలయసిబ్బంది, అన్ని గ్రామాల వైసీపీ నాయకులు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల వీరాస్వామి కోరారు.

చంద్రబాబుపాలనంతా మోసపూరితం

వలేటివారిపాలెం నవంబరు 30, ప్రభాతవార్త మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనంతా మోసపూరితమని వలేటివారిపాలెం జెడ్పీటీసీ ఇంటూరి భారతి, మండల వైసీపీ అధ్యక్షుడు పరిటాల వీరాస్వామి అన్నారు. అబద్ధపు హామీలతో ప్రజలను నయవంచన చేశారని ఆయన ఆరోపించారు. గురువారం మండలంలోని పోలినేనిచెరువు గ్రామంలో సర్పంచ్ యాళ్ల సుబ్బరాజ్యం అధ్యక్షతన ఈ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార క్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో రఫీక్‌అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి పంచాయతీ వైసీపీ యువనేత యాళ్ల శివకుమార్ రెడ్డి అధ్యక్షత వహించారు. తొలుత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మరియు దివంగత సర్పంచ్ యాళ్ల బ్రహ్మారెడ్డి విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ భారతి, మండల వైసీపీ అధ్యక్షుడు పరిటాల వీరాస్వామి, సీనియర్ నేత ఇంటూరి హరిబాబులు ముఖ్యఅతిథులుగా హాజరై ఈ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే అంశంపై మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలను ఎంపీపీ, జెడ్పీటీసీలు వివరించారు. వివిధపథకాలను అమలు చేసిన వివరాలు తెలిపే సంక్షేమ పథకం బోర్డును ఆవిష్కరించారు. తదుపరి గ్రామంలో ఇంటింటికి తిరిగి గత ప్రభుత్వం అప్పట్లో ఇచ్చిన హామీలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. బేషరతు రుణమాఫీ, ఆడబిడ్డ జన్మిస్తే రూ.30వేలు హామీ, ఇంటికొక ఉద్యోగం, నిరుద్యోగభృతి, కుటుంబానికి 12గ్యాస్ సిలెండర్లు, పాఠశాలల బలోపేతం తదితర హామీలు ఇచ్చారు గదా! అవి అమలయ్యాయా ? అని ప్రజలను వీరాస్వామి, జెడ్పీటీసీ భారతిలు అడిగారు. ఇందుకు పలువురు గ్రామస్తులు ఇవ్వలేదని సమాదానం చెప్పారు. కావున చంద్రబాబు మోసం చేసినట్లే కదా అని అనానరు. అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన 39 రకాల హామీలు అందుతున్నాయా అని అడిగారు. అన్ని పథకాల లబ్ది సకాలంలోనే అందుతున్నాయి, కావున ఈ రాష్ట్రానికి జగనే కావాలని పలువురు మహిళలు నేతలుతో అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేతలు అనుమోలు వెంకటేశ్వర్లు, వేణుగోపాలరెడ్డి, సర్పంచ్‌లు సతీష్, డేగా బుజ్జి, పోలినేనిపాలెం వెంకటస్వామి, కంచర్ల బాలాజి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ద్రోహి వెల్లంపల్లి శ్రీనివాస్

కావలి, నవంబరు 30 ప్రభాతవార్త ఆర్యవైశ్యుల ద్రోహి వెల్లంపల్లి శ్రీనివాస్ అని కావలి ఆర్యవైశ్య నేతలు దుయ్యబట్టారు. కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం టిడిపి కార్యాలయంలో గురువారం ఆర్యవైశ్య నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడారు. వెల్లంపల్లి శ్రీనివాస్ సవాల్‌కు ప్రతి సవాల్ విసిరిన టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండి రాకేష్‌కి మద్దతుగా ఈ సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ఆర్యవైశ్యులకు టిడిపి ఏం చేసిందో చర్చకు రావాలన్న వెల్లంపల్లికి కనీస జ్ఞానం లేదన్నారు.

కార్తీక మాసంలో వన సమారాధనకు భూమి పూజ చేస్తే దానిని అడ్డుకోవడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. డిసెంబరు 3న విజయవాడ కన్యకాపరమేశ్వరి ఆలయంలో చర్చకు సిద్దంగా వున్నామని సవాల్ విసిరారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తోందని, ఆర్యవైశ్యులపై జరుగుతున్న కక్ష సాధింపు దోరణిపై వారు విరుచుకుపడ్డారు. ఆర్యవైశ్యులకు పెద్దపీట వేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. కులం పేరుతో అంచలంచెలుగా ఎదిగిన వెల్లంపల్లి శ్రీనివాసరావు మంత్రి పదవికి కళంకం తెచ్చారన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో ఆర్యవైశ్యులపై వైసిపి ప్రభుత్వం చేసిన దాడులు అందరికి తెలుసునన్నారు. ఈ రోజు తెలుగుదేశం పార్టీ గురించి మాట్లాడే స్థాయి వెల్లంపల్లికి లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు సవాళ్లు చేయడం మాని విజ్ఞతతో ఆర్యవైశ్యులకు మంచి చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి బొగ్గవరపు శ్రీనివాసరావు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట రమేష్, కార్యదర్శి చవల మురళి, టిడిపి ఆర్యవైశ్య నాయకులు చవల రామకృష్ణ, పోతుగంటి శ్రీకాంత్, కటకం రాము, వాయుగుండ్ల వెంకటేశ్వర్లు, అచ్యుత శ్రీకాంత్, నటుకుల వెంకట సురేష్, ఇడిముక్కల పవన్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

గిరిజనులకు భోజనం, అరటి పండ్లు పంపిణీ

కావలి రూరల్, నవంబరు 30 ప్రభాతవార్త విజయభారత్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు వై.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో గుప్త దాత సహకారంతో గురువారం కావలి సమీపంలోని కాలేరిగుంట గిరిజన కాలనీలో 60 మందికి భోజనం ప్యాకెట్లు, అరటి పండ్లు, పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా మాట్లాడుతూ కిరణ్‌కుమార్ అధ్యాపకులుగా బాధ్యతలు నిర్వహిస్తూ పేదలకు ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. విజయభారత్ ఛారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని మహిళా మండలి ఖాదర్‌బి, వనజ, రత్నమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ యం.వి.ప్రసాద్‌రావు, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ మధుసూదన్‌రావు, జాగో సంస్థ జమీర్, టైం టు హెల్ప్ రమేష్, గుడ్‌మెన్ సంస్థ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వరకవిపూడిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం

తోటపల్లిగూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త మండలంలోని వరకవిపూడి గ్రామంలో స్థానిక సర్పంచ్ ఇస్సనాక రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు.

మొదట ఈవోపీఆర్డీ నారా యణరెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ సచివాలయాల కన్వీనర్ తలమంచి సురేంద్రబాబు ఆధ్వర్యంలో వరకవిపూడి సచివాలయాల పరిధిలో జరిగిన అభివృద్ధి సూచిక బోర్డును ఆవిష్కరించారు. వాలంటీర్లకు మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల సచివాలయాల కన్వీనర్ తల మంచి సురేంద్రబాబు మాట్లాడుతూ గృహసారధులు, వాలంటీర్లు తమకు కేటాయించిన బుక్‌లెట్ ద్వారా ప్రజలలో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిం చాలన్నారు.

దాదాపు 28 రాష్ట్రాలలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రశంసిస్తున్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని అదే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాకాని గోవర్ధన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

20వ డివిజన్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

నెల్లూరు సిటీ, నవంబర్30, ప్రభాతవార్త నెల్లూరు రూరల్ నియోజకవర్గలోని 20వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం ఇరుకలల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ రావు శ్రీనివాసరావు అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకవైపు జోరు వానకురుస్తున్నటికీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై ఉన్న విశ్వాసంతో, ఆదాల ప్రభాకర్‌రెడ్డిపై అభిమానంతో డివిజన్లో కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఇటీవల చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం డివిజన్లో దొమ్మరపాలెంలో పార్టీ జెండా విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ ఇంచార్జ్ తాళ్లూరు సురేష్‌బాబు, క్లస్టర్ అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వూరుభాస్కర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ సురేష్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయ కన్వీనర్లు చెవిరెడ్డి గోపాల్‌రెడ్డి, పోలంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి, జి. సరళమ్మ, రమాదేవి, రసూల్, వాసంతి, పిచ్చిరెడ్డి, మధు, వెంకటేశ్వర్లు, రాజేశ్వరి, కృష్ణవేణి, భాగ్యమ్మ, బుజ్జయ్య, స్థానిక నాయకులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారుడు సజ్జలకు ఘనసత్కారం

నెల్లూరు, నవంబరు30 ప్రభాతవార్త–విద్య గురువారం రాత్రి నగరంలోని స్థానిక డిఆర్‌ఉత్తమలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని ప్రయివేట్ విద్యాసంస్థల నిర్వాహకులు, అపుస్మా నాయకులు, కెజీబీవీ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి ప్రతి పేదవాడికి విద్యా అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులకు మేలు చేయగలిగే మేరకు చేస్తామని హామీ ఇచ్చారు. విద్యావ్యవస్థలో నాడు నేడు, జగనన్న గోరుముద్ద, అమ్మఒడి, విద్యా కానుక, ఇంగ్లీషుమీడియం చదువు, వంటి వాటిని అమలు చేస్తూ అందరి మన్ననలు అందుకున్నారన్నారు. అలాగే ప్రతి క్రాంట్రాక్టు ఉద్యోగి ఆనందంగా ఉండాలని వారిని పర్మినెంట్ చేయటం జరిగిందన్నారు. ప్రయివేట్ పాఠశాలల గుర్తింపు అంశం 8 సంవత్సరాలకు పెంచటం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంస్కరణలను చేయనున్నామని ఆయన తెలిపారు. అనంతరం ప్రయివేట్ విద్యాసంస్థల కరస్పాండెంట్లు శాలువాలుకప్పి ఆయను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అపుస్మా నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రతా సదుస్సు

కందుకూరు, నవంబర్30, ప్రభాతవార్త నెల్లూరు ఉపరవాణా కమిషనర్ శ్రీ బి.చందర్ ఆదేశాల మేరకు గురువారం బిఆర్ ఆక్స్‌ఫర్డ్ జూనియర్ కళాశాలలో రహదారి భద్రతపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కందుకూరు మోటార్ వాహనాల తనిఖీ అధికారిఎస్‌కె యండి రఫీ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే ట్రాఫిక్ నిబంధనలు గురించి అందరికీ అవగాహన ఉండాలని, అదేవిధంగా రహదారి భ్రదతా గురించి, ట్రాఫిక్ నిబంధనల గురించి ప్రమాదరహితులుగా వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నరేంద్ర, రహదారి భ్రదతా సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయండి

నెల్లూరు కార్పొరేషన్, నవంబర్ 30, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసి ఎక్కువ సంఖ్యలో క్రీడాకారులు, వీక్షకులు పాల్గొనేలా ప్రోత్సాహం కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులకు గురువారం ఒక ప్రకటనలో సూచించారు. జిల్లా స్థాయి, మండలస్థాయి, మున్సిపల్, నగరపాలక సంస్థ, వార్డుల స్థాయిలో క్రీడల్లో పాల్గొనేవారికి అన్ని స్థాయిల్లోని అధికారులు, సచివాలయ కార్యదర్శులు ప్రత్యేక శద్ధ తీసుకుని టోర్నమెంట్‌లో ఎక్కువ సంఖ్యలో పాల్గొనేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. 15సంవత్సరాలు దాటిన వారిని క్రీడాకారులుగా, 8సంవత్సరాలు దాటిన వారిని వీక్షకులుగా రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని సూచించారు. అన్ని పాఠశాలలు, విద్యాలయాల్లో, పాలటెక్నిక్ కళాశాలల్లో అవగాహన కల్పించి పెద్ద సంఖ్యలో క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని కమిషనర్ సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షించాలిన కమిషనర్ సూచించారు. ఆసక్తి ఉన్నవారు సచివాలయాలతోపాటు 1902 అన్లైన్ విధానాల్లో కూడా రిజిస్ట్రేషన్ చేసుకునేలా అవగాహన కల్పించాలని కమిషనర్ పేర్కొన్నారు.

2న కృష్ణచైతన్యతో మెగా జాబ్‌మేళా

నెల్లూరు, నవంబరు30 ప్రభాతవార్త–విద్య డిసెంబరు 2న కూకుటూరులోని తమ పిజీ కళాశాలలో ప్రముఖ ఎన్ఎంసి కంపెనీల ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాను నిర్వహించనున్నామని కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్స్ ఆర్‌వి.కృష్ణారెడ్డి, పర్వతరెడ్డి రాణా ప్రమోద్‌రెడ్డిలు తెలిపారు. గురువారం ఈ జాబ్‌మేళాకు సంభందించిన గోడ ప్రత్తులను నగరంలోని స్థానిక కృష్ణచైతన్య రీజనల్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఈ శనివారం జరిగిఏ ఈ జాబ్‌మేళాలో 12 ఐటీ, పార్మసీ, ఇండస్ట్రీ రిలేటెడ్ కంపెనీలు పాల్గొననున్నాయని సుమారు 1000 ఉద్యోగాల భరేకోసం ఎంపికలను నిర్వహించనున్నారన్నారు. జిల్లాలోని 10వ తరగతిన ఉండి డిగ్రీ, పిజీ , ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు ఈ మేళాలో పాల్గొనవచ్చన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిజీ డీన్స్ డాక్టర్ యూ.మల్లికార్జునయ్య, టి.జ్యోతి, ప్రిన్సిపాల్ ఎం.ప్రసాద్, ప్లేస్‌మెంట్ అధికారి భానుచంద్రారెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి సన్నిధికి ఆర్టీసీబస్సులు

వలేటివారిపాలెం నవంబరు 30, ప్రభాతవార్త అయ్యప్పస్వామి మాలధారణ భక్తుల అవసరం దృష్ట్యా కందుకూరు నుండి స్వామివారి సన్నిధి శబరిమలైకి ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు కందుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ కె.పెద్దన్నశెట్టి తెలిపారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పుణ్యక్షేత్రాన్ని దర్శించుటకు రానూ పోనూ సుమారు 6 రోజులు పాటు ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరు రూ.4500లు చెల్లించాల్సి ఉందన్నారు. కావున కందుకూరు పరిసర ప్రాంత భక్తులు ఈవిషయమై స్థానికడిపోలో సంప్రదిస్తే సౌకర్యవంతమైన లక్జరీబస్సును ఏర్పాటు చేస్తామన్నారు. మార్గమద్యంలో గల పుణ్యక్షేత్రాలను సైతం దర్శించుకునే అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కర్ణాటక ప్రాంతంలోని పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు ప్రయాణంలో రాయితీ సౌకర్యం ఉందన్నారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ పెద్దన్నశెట్టి భక్తులకు విజ్ఞప్తిచేశారు.

సాయి శ్రీనివాస్‌కు విశ్వకర్మ లెజండరీ పురస్కారం

కావలి రూరల్, నవంబరు 30 ప్రభాతవార్త కావలి పట్టణానికి చెందిన వాస్తు బ్రహ్మ డాక్టర్ మాచవరం గౌరీశంకర్ కుమారుడు మాచవరం నరసింహ సాయిశ్రీనివాస్ సాఫ్ట్‌వేర్ రంగంలో చేసిన విశిష్ట సేవలను గుర్తించి విశ్వకర్మ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విశ్వకర్మ లెజండరీ పురస్కారం అందజేసింది. హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాజు గానసభ మండలంలో హీరో, బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్‌బాబు చేతుల మీదుగా సాయి శ్రీనివాస్‌కు ప్రశంసా పత్రాన్ని, మెమోంటోని అందజేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి విశ్వకర్మ జాతీయ లెజండరీ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా మాచవరం నరసింహసాయి శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు.

ఇచ్చిన హామీల్ని నెరవేర్చిన ఘనత సియం జగన్మోహన్‌రెడ్డిదే

కావలి రూరల్, నవంబరు 29 ప్రభాతవార్త రాష్ట్రం ఎన్నో ఇబ్బందుల్లో వున్నా ఇచ్చిన హామీల్ని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని కావలి మండల వైసిపి అధ్యక్షులు, జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, మండల జెసిఎస్ కన్వీనర్ నాగన్నగారి శ్రీనివాసులు తెలిపారు. కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సూచనలతో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లబ్దిదారులకు అందజేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందజేసి అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో వున్నా, కరోనాతో అతలాకుతలమైనా ఇచ్చిన మాట కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తూ అందరి ప్రశంసలు పొందిన జగన్మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా, కావలి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని తెలిపారు. గౌరవరం సర్పంచ్ దేవరపల్లి రాధిక, ఎంపిటిసి రమణమ్మ, మా జీ జెడ్పీటీసీ కందుల శ్రీనివాసులు, ఆనెమడుగు ఎంపిటిసి యాలపల్లి దాసు, వైసిపి నాయకులు తాళ్ళపాళెం శ్రీను, బాబు, కోటేశ్వరరావు, ఎస్.బ్రహ్మయ్య, సచివాలయ సిబ్బంది, గృహ సారథులు, వాలంటీర్లు,ప్రజలు పాల్గొన్నారు.

ఇచ్చిన ప్రతి హామిని నేరవేర్చిన జగనన్న

వరికుంటపాడు,నవంబర్ 30,ప్రభాతవార్త : ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామిని నేరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్,వైకాపా మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడులు అన్నారు.గురువారం మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో స్థానిక వైకాపా నేత బొల్లా మురళి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మణపల్లి లో నేతలు గడపగడప తిరుగుతూ వైకాపా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు,జరిగిన అభివృద్ధి కార్యాక్రమాలను ప్రజలకు వివరించారు.అలాగే చంద్రబాబు నాయుడు గతంలో అధికారంలోకి వచ్చేందుకు ఆరువందల అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన వాగ్దానాలను మరిచి తమ పార్టీ నేతలు దోచుకునేందుకు నీరు-చెట్టు వంటి పథకాలను చేపట్టారనీ,ప్రజలకు ఎలాంటి మేలు జరిగేలా పథకాలను చేపట్టలేదని ప్రజలకు వివరించారు.ప్రతి ఇంటా వెలుగులు నింపాలంటే తిరిగి జగనన్నే ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని,కాబట్టి ప్రజలు సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందించిన జగన్‌మోహన్‌రెడ్డి ని ఆశ్వీరదించాలనీ కోరారు.2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వెఎస్ జగన్ మోహన్‌రెడ్డిని,ఉదయగిరి శాసన సభ్యుడుగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజారిటి తో గెలిపిస్తే ,రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందనీ ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమములో నేతలు జంపాల హైమారావు,గుర్రం వెంకటేశ్వర్లు,దుద్దుకూరి పవన్,దారపనేని చెన్నారాయుడు,తెల్లగొర్ల వెంకటసుబ్బయ్య,జంపాలసుబ్బయ్య,దుద్దుకూరి రాధకృష్ణ,మాదాల మధు,వాలంటీర్లు వంశీ,విజయ్,రితీ ష్‌కుమార్,రవి,హబీముున్నీషా బేగం తదితరులు పాల్గొన్నారు.

దాసరి లక్ష్మమ్మకు ఘన నివాళులు

వరికుంటపాడు,నవంబర్ 30,ప్రభాతవార్త : మాజీ ఎఎంసి డైరెక్టర్,తోటల చెరువుపల్లి గ్రామ వైసీపీ సినియర్ నాయకుడు దాసరి ఎర్రాఓబయ్య మాతృమూర్తి దాసరి లక్ష్మమ్మ దశదిన కర్మలో ఎఎంసి మాజీ చైర్మన్ షేక్ అలీఅహ్మద్,మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు,నేతలు పగడాల వరలక్ష్మయ్య,ముల్లంగి శ్రీధర్,బొల్లా మురళి,రాయల్ల మధుసూ దన్‌రావు,దారపనేని చెన్నరాయుడు,పాలకొల్లు తిరుపతిరెడ్డి,బండారు వెంకటరత్నం,కొమ్మలపాటి మాల కొండరావు,పిడుగు బాలచంద్ర,కాలె రమేష్,భాష బత్తిన కొండమ్మ, సర్పంచ్‌లు పేర్ణంపాటి పెద్దమౌ లాలి,ఎరమల ప్రభాకర్,శేషం నాగభూషణం,ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి, తదితరులు పాల్గొని దాసరి లక్ష్మమ్మ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.

ప్రీహోల్ట్‌కు జనంకరువు,అబ్దిదారులూ అంతంత మాత్రమే

జలదంకి,నవంబర్30,ప్రభాతవార్త:జలదంకిలో గురువారం చేపట్టిన ప్రీహోల్డ్ కార్యక్రమానికి లబ్దిదారులు కొద్దిమంది రావడం,జనం అసలే లేకపోవడం చర్చనియాంశమైంది.అంతెందుకు అదికారపార్టీ నేతలుకూడా చాలపలుచగ కనపడడం పలు సందేహాలకు తావిచ్చింది. ఉదయగిరి నియోజకవర్గ సమస్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి విచ్చేసే సమయానికి హాజరవుతారులే అనుకున్నారంత కాని అప్పటికికూడా ఖాళీ కుర్చీలే దర్శనమివ్వడం గమనార్హం.దీనిపై అటు అదికారులు,ఇటు నేతలు ఒకరిముఖాలు ఒకరు చూసుకోవడం కనిపించింది.అయితే కొందరు దీనిపై విశ్లేశిస్తూ అదికారులలో ఆశక్తిలేదు,నాయకులలో అసలే లేదన్నది కనపడిందని పెదవివిరవడం కొసమెరుపు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టే ప్రతి కార్యక్రమం జనోపకారమే కాని స్తానిక నేతల్లో అసమ్మతి బేదాభిప్రాయాలు నెలకొని ఈదుస్తుతి దాపురించిందని రాజగోపాలరెడ్డి కాదుకదాఒంకోపెద్ద పార్టీ ప్రముఖుడు వచ్చిన మండలంలో ఇదేస్తితని ఓఅదికారపార్టీ నాయకుడు అభిప్రాయపడడం గమనార్హం.లేకపోతే పట్టాలు పంపణి విషయం ఎవరికి చెప్పకపోవడం నాయకులకే తెలియదనడం ఏమనుకోవాలి ఇది ఎటుదారితీస్తుదోనని ఒక్కరికైనా పట్టింద ఈలెక్కన రేపు రాబోయే ఎన్నికల్లో వీరు ఊదరగొడుతున్నట్టు పదివేలపైచిలుకు ఉత్తుత్తిదే నంటు చప్పరిస్తు అయినా మనకెందుకులే అంటు అనేత జారుకోవడం పై అందరు విస్తుపోయారు.

అందరు సంతోషంగా ఉండాలన్నదే జగన్‌మోహన్‌రెడ్డి తాపత్రయం

జలదంకి,నవంబర్30,ప్రభాతవార్త:రాష్ట్ర ముఖ్యమంత్రిగ వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నోపదకాలు ప్రవేశపెట్టి అమలుకు పకడ్బంది చర్యలుతీసుకుంటు లబ్దిదారుల దరిచేరుస్తున్నవైనం అందరు సంతోషంగ వుండాలన్న తాపత్రయంతోనేనని వై.సి.పి ఉదయగిరి నయోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. స్తానిక పద్మావతి కళ్యాణమండపంలో గురువారం ఫ్రీహోల్డ్ అసైన్‌మెంట్ పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.దీనికి ముఖ్యఅతిదిగా విచ్చేసి ఆయన అబ్దిదారులకు పట్టాలు అందజేసి మాట్లాడారు.ఎన్నో ఎళ్లనుంచి ప్రభుత్వభూములను అనుభవిస్తున్న వారికి అన్ని హక్కులు కల్పించే విదంగ పట్టాలు పంపిణీచేయడం సామాన్యమైన విషయం కాదన్నారు..అబ్దిదారుల్లో బడుగు,బలహీన వార్గలవారే నన్నది సుస్పష్టం ఇంతటి మహత్తర కార్యక్రమం గతంలో ఏముఖ్యమంత్రి చేయలేదన్నది జగమెరిగిన సత్యమని అన్నారు.నిత్యం ఏదోఒక ప్రజోపకార కార్యక్రమానికి శ్రీకారంచుడుతున్నాడేకాని ఏనాడైన ప్రకటనలతో కాలయాపన చేయలేదని స్పష్టంచేశాడు.జగనన్న సురక్షతో లక్షలాది దృవపత్రాలు పంపిణీచేయించి పాపం బడుగుజీవుల కళ్ళలో అనందం నింపడం అందరికి తెలిసిందేకా,అలాగే ప్రతి ఇంటా ఆరోగ్యం జగనన్న ఆరోగ్య సురక్షతోనే సాద్యమయిందని వివరించాడు.ఇలా ఎన్నోపదకాలు అందిస్తు ఎం.ఎల్.ఎలను ప్రతి గడపకు పంపించి ప్రభుత్వ పదకాలు అర్హులకు దరిచేరినాయా లేదానని వాకబుచేసిమరీ పలకరించి వస్తుండడం ఒక్క జగనన్న ఏలుబడిలోనే సాద్యమయిందని స్పష్టచేశారు.ఇక సంక్షేమం విషయానికి వస్తే పరవళ్ళు తొక్కుతుండడం అందరం చూస్తున్నాముకదాని అన్నారు.ఇంతటి గొప్ప సి.ఎం మరే రాష్ట్రంలోలేడని మరోమారు జగనన్ననే ముఖ్యమంత్రి అయితే మరింతగ రాష్ట్రం ముందుకు దూసుకుపోతుందని తెలియజేశాడు.రాబోయే ఎన్నికలో ప్రజలు అయనకు మద్దతుగవుండాల్సిన అవసరం ఎంతైనావుందని పిలుపునిచ్చాడు.కావలి ఆర్.డి.ఒ శ్రీనానాయక్ మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశానుసారం ఈపట్టాల పంపిణీకార్యక్రమం చేపట్టామని తెలిపాడు.ఇదొక గొప్పచర్యని అభివర్ణించాడు ఇంతమంచి పనికి శ్రీకారం చుడుతున్నామంటే అదికారులు,ప్రజాప్రతినిదులు పకడ్బందీ ప్రణాళికతో ముందుకు పోవాలని అభిప్రాయ పడ్డారు.గత కొంతకాలంగ రాత్రంబవళ్ళు విశ్రమించకుండ అదికారులు ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి కష్టపడుతున్నారని కితాబిచ్చాడు.అయితే జలదంకి మండలానికి సంబందించి ప్రజలు సమస్యల పరిష్కారం కోరుతు ఉన్నతాదికారులను ఆశ్రయించడం దురదృష్టమని అన్నారు.దీనినబట్టి ఇక్కడ సచివాలయ,తహసిల్‌దార్ కార్యాలయాలలో పనులు కావడంలేదని అర్ధమవుతుందని అన్నారు.దీనినిబట్టి సచి వాలయ,మండల స్తాయి అదికారులు పూర్తిస్తాయిలో విఫలమైనట్టేనని కుండబద్దలు కొట్టారు.ఈపద్ధతి మారాలని అన్నారు.సమస్యలకు ఎక్కడ బ్రేక్‌పడుతుంది అన్న మూలాలలోకి వెళ్ళి చట్టాలు చెబుతున్న వైనాన్నికూడా ప్రజాప్రతినిధులు అర్ధంచేసుకోవలసిన అవసరం ఎంతైనావుందని కోరారు.ఈఫ్రీహోల్ట్‌లో మండలంలోని పలుగ్రామాలకు సంబందించి 259మంది లబ్దిదారులకు 311ఎకరాల హక్కులు కల్పించినట్టు వివరించాడు.ఇంకా ఎవరైన మిగిలివుంటే గుర్తించి గ్రామస్తాయిలో చిర్చించి వారికికూడా పట్టాలు ఇచ్చేందుకు చర్యలు చేపడతామని తెలిపాడు ఈకార్యక్రమంలో వై.సి.పి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి,వై.సి.పి జిల్లా ప్రచారకార్యదర్శి ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి,జటాపిటిసి సభ్యురాలు మేదరమెట్ల శివలీలమ్మ,తహసిల్‌దార్ రమణయ్య,రెవెన్యూ సిబ్బందితోపాటు ఆయా పంచాయతీల నేతలు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే దూసుకుపోతున్న అభివృద్ధి

కోవూరు, నవంబరు30 ప్రభాతవార్త : రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరులోని పాటూరు పంచాయతీలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు, జగనన్నే మా నమ్మకం కార్యక్రమాల్లో డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్ని కుయుక్తులు పన్నినా జగన్‌మోహన్‌రెడ్డినే మరలా ముఖ్యమంత్రిగా పీఠం ఎక్కడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మానిఫెస్టోలో చెప్పిన వాగ్దానాలే కాకుండా చెప్పనివి కూడా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. మాయ మాటలు చెప్పే ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మవద్దని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న ప్రసన్నకుమార్‌రెడ్డిని మరలా ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి,్డ, గ్రామ సర్పంచ్ శ్రీదేవి,ఎంపీటీపీ సభ్యులు విజయసేనారెడ్డి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు సుబ్బరాయుడు, పార్టీ నేతలు ప్రసాద్, ఆదిరెడ్డి, కె. మల్లికార్జున, సుదాకర్, సుధాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు, తదితరులు ఉన్నారు.

వర్షంతో రైతన్నల్లో హుషారు

కోవూరు, నవంబరు30 ప్రభాతవార్త : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కోవూరు మండలంలో కురుస్తున్న వర్షాలు రైతులకు మరింత మేలు చేసే విధంగా ఉన్నాయి. ఇటీవల కాలం వరకు డెల్టా ప్రాంతమైన ఈ మండలంలో వరి సాగు చేయాలా వద్దా అనే నియమాంసలో ఉన్న రైతులకు ఈ వర్షం ఎంతగానో ఉపశమనం కలిగించింది. దీంతో వ్యవసాయ శాఖ సలహాలు, సూచనల మేరకు ఒకవైపు నార్లు పోసే కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా.. మరి కొంత మంది రైతులు నాట్లు వేసే కార్యక్రమాలను చురుగానగ చేపడుతున్నారు. గురువారం కురిసిన వర్షం కారణంగా మురికి కాలువలు సైతం పొంగి ప్రవహించాయి. లోతట్టు ప్రాంతాలకు ఇబ్బందులు తలెత్తకుండా ఆయా ప్రాంతాల్లో గ్రామ రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేశారు.

షిరిడీ సాయినాధునికి అభిషేక పూజలు

కోవూరు, నవంబరు30 ప్రభాతవార్త : కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న శ్రీ షిరిడీ సాయి మందిరంలో కార్తీకమాస గురువారం సందర్భంగా స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్‌స్వామి ఆధ్వర్యంలో ప్రాత:కాలమునే అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఆలయవ్యవస్థాపక ధర్మకర్త పచ్చిపాల సుజాత, ధర్మ కర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి,మేనేజర్ వెంకట రమణారెడ్డి,భక్తులు ఉన్నారు.

వినూత్న రీతిలో ఆంగ్ల బోధన చేస్తున్న జ్యోతి శ్రీనివాసులు

ఉదయగిరి,నవంబర్30,ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల విషయ పాఠశాల సముదాయ సమావేశంలో ఎంఈవో తోట శ్రీనివాసులు పాల్గొనటం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలంలోని వెంగల్‌రావునగర్ ఉన్నతపాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు జ్యోతి శ్రీనివాసులు 8వ తరగతి విద్యార్థులకు ఆంగ్ల బోధన హరిదాసు వేష దారణ ధరించి బుర్రకథ రూపంలో బోధించడం జరిగింది.అదితిలకించిన ఉపాధ్యాయులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఈ విధంగా అందరూ ఉపాధ్యాయులు ఏదోఒక నైపుణ్యంతో వినూత్నంగా బోధించడం వలన విద్యార్థుల త్వరగా గ్రహించి వారి యొక్క పఠన అభ్యసన,నైపుణ్య సామర్థ్యాలను మెరుగుపరుచుకుంటారని తెలియజేశారు.ఇంట్రాక్టివ్ ప్లాట్ ప్యానల్స్ ద్వారా బోధించడం ద్వారా విద్యార్థులు గ్రహించింది చిరకాలం గుర్తుండిపోయే విధంగా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటారని తెలిపారు.అంతేకాకుండా విద్యార్థుల లర్నింగ్ స్కిల్స్ మెరుగుపడతాయని తెలిపారు.ఈ ఆంగ్ల విషయ పాఠశాల సముదాయ సమావేశంలో ఉదయగిరి,వరికుంటపాటు,దుత్తలూరు,సీతారమపురం ఆంగ్ల విషయ ఉపాధ్యాయులు,పాఠశాల సముదాయ అధ్యక్షులు,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.బాలకేశవులు పాల్గొన్నారు.

డిజిటల్ పేమెంట్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

కోవూరు, నవంబరు30 ప్రభాతవార్త : కోవూరు పంచాయతీకి ఇంటి పన్ను, కుళాయి పన్ను చెల్లించే ప్రజలు డిజిటల్ లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శి శివకుమార్ తెలిపారు. కోవూరులోని గ్రామ పంచాయతీలో గురువారం మొట్టమొదటి డిజిటల్ లావాదేవీల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం పంచాయతీకి సంబంధించి ఇంటి పన్ను, కుళాయి పన్ను ఇతరత్రా అన్నింటికీ డిజిటల్ లావాదేవీల ద్వారా చేపట్టాలని ఆదేశించి దీనికి సంబంధించి పం చాయతీ కార్యదర్శులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని రానున్న రోజుల్లో అన్ని పన్నులను డిజిటల్ లావాదేవీల ద్వారా చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మొట్టమొదటి డిజిటల్ పేమెంట్ చేసిన పి. వెంకటరమణయ్యను ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అభినందించారు.

వర్క్‌బుక్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలి

కోవూరు, నవంబరు30 ప్రభాతవార్త :ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యా ర్థులకు సంబంధించి వర్క్‌బుక్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ అన్నారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీ పరిధిలోని చెంచమ్మ తోపు, చక్కిరాల దిబ్బ ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సంబంధించిన ఈ వర్క్‌బుక్‌లో ఏమైనా తప్పులు ఉంటే వాటిని సరిదిద్ది విద్యార్థుల్లో దాగ ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రాథమిక దశ నుంచి విద్యార్థులకు చదవడం, రాయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. జేబీఆర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు జరుగుతున్న కాంప్లెక్స్ స్థాయి శిక్షణా కార్యక్ర మంలో ఆయన పాల్గొని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

వృద్ధులకు అల్పాహారం ,పండ్లు పంపీణి

బుచ్చి నవంబర్ 30 ప్రభాతవార్త క్రీమ్ సంస్థ ఆద్వర్యంలో రేబాల గ్రామంలో ఆశ్రితవృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు,అల్పాహారం పంపీణి చేశారు.ఈ సందర్భంగా సంస్థ అద్యక్షులు తడిసిన ఇజ్రాయిల్ మాట్లాడుతు క్రీమ్ స్వచ్ఛంధ సంస్థ ఆద్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఏదైన శుభాకార్యాలు నిర్వహించనప్పుడు ఇటువంటి ఆశ్రమాలలో ఉన్న వృద్ధులను గుర్తుపెట్టుకొని వారికి ఆహారం లాంటివి అందించాలని ఆయన కోరారు. తమ కుమార్తె విజయా ఎలిజిబెత్ నిశ్చితార్థం సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులందరికి అల్పాహారం, పండ్లు పంపీణి చేయడం జరిగిందని,వారు తృప్తిగా వాటిని స్వీకరించారని తెలిపారు.ఈకార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు బి.శేషాద్రి,వృద్ధులు పాల్గొన్నారు.త్వరలో మరికొన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్రను విజయవంతం చేయండి

సంగం నవంబర్ 30 ప్రభాతవార్త సంగం మండలం గాందీజన సంఘం గ్రామ పంచాయితీలో వికసిత్‌భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఎంపిడివో గోపి, వెలుగు ఏపిఎం విజయలక్ష్మి, ఏపిఓ రమాదేవి, హౌసింగ్ ఏఇ ఖరిముల్లా అగ్రికల్చర్ ఏఇ శ్రీహరి పాల్గొన్నారు.అలాగే వికసిత్ భారత్ సంకల్పయాత్ర జిల్లా కో ఆర్డినేటర్,బిజెపి ఓబిసిమోర్చ జోనల్ ఇంచార్జి ముక్కు రాధాకృష్ణగౌడ్, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరమ్మ, బిజెపి ఎస్సిమోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసులు,బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు విజయశ్రీ,ఎస్టీ మోర్చ జిల్లా అద్యక్షులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిట్టచివర లబ్దిదారునికి చేరేవరకు అధికారులు పార్టీనాయకులు, కార్యకర్తలు నిత్యం పనిచేయాలని తద్వారా వికసిత్ భారత్ ఆకాంక్ష నెరవేరుతుందని అన్నారు.ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు గురించి వివరించారు. దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈకార్యక్రమంలో ఆయుష్మాన్‌భారత్ కార్డులు,ఉజ్వల గ్యాస్ కనక్షన్లు నాయకుల చేతుల మీదుగా పంపీణి చేశారు.ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది, వాలింటర్లు పాల్గొన్నారు.

తుఫాను హెచ్చరికల నేపథ్యంలో .. ఎంపీడీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్

ఉదయగిరి,నవంబర్30,ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో శానిటేషన్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ఎంపిడివో డి.ఈశ్వరమ్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు తుఫాను హెచ్చరికలు ఉన్నందున గ్రామాలలో వర్షప్రభావం వలన శానిటేషన్ సమస్య తలెత్తితే 9491076787అనే నెంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు.సమస్య తమ దృష్టికి వచ్చిన వెంటనే సిబ్బందని పంపించి సమస్యను పరిష్కరిస్తామని ఆమె తెలిపారు.అందుకు నోడల్ ఆఫీస్ర్ అధికారి మల్లికార్జున్‌ను నియమించినట్లు తెలిపారు.ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నట్లు ఆమె తెలిపారు. మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయగిరిలో నాయిబ్రాహ్మణ సాధికారసమితి ప్రచారం

ఉదయగిరి,నవంబర్30,ప్రభాతవార్త మండలకేంద్రమైన ఉదయగిరిలో టిడిపి నెల్లూరు పార్లమెంట్ నాయిబ్రాహ్మణసాధికార సమితి అధ్యక్షులు ఆల్లూరు శ్రీహరి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి పట్టణంలోని నాయిబ్రాహ్మణులను మర్యాదపూర్వక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.రాబోయే 2024ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.నాయిబ్రాహ్మణులను ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తమ సమస్యలను ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందిచలేదని ఆవేదన వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి ఈదర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి రాక

వరికుంటపాడు,నవంబర్ 30,ప్రభాతవార్త : అసెన్‌మెంట్ పట్టాలు పొంది 20 సంవత్సరాలు పూర్తి అయిన రైతులకు సెటిల్మెంట్ పట్టాలు చేస్తు ,భూ హక్కు పత్రాలను ప్రభుత్వం మంజూరు చేసింది ఆ పత్రాలను పంపిణీ చేయడం కోసం వైకాపా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి శుక్రవారం రానున్నారనీ మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు,మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్‌లు తెలిపారు.శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు వరికుంటపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఈ భూపత్రాల పంపిణీ కార్యాక్రమము జరుగనుందనీ కావున ఈ పత్రాలు మంజూరైన రైతన్నలు, వైసిపి నాయకుల

శాక్సోఫోన్‌ను వాయించి అందర్ని అలరించిన బియంఆర్

కావలి రూరల్, నవంబరు 30 ప్రభాతవార్త కావలి పట్టణం 8వ వార్డులో గురువారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో సత్యం సూపర్ బ్యాండ్ మేళాని తాళ్ళపాళెం సత్యనారాయణ బృందం వాయిస్తుండగా అందులోని శాక్సోఫోన్‌ను తాళ్ళపాళెం సత్యనారాయణ రమణీయంగా వాయించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు శాక్సోఫోన్‌ను తీసుకొని వాయించి అందరిని అలరించారు. అనంతరం కందుకూరు శాసనసభ్యులు, మాజీ మంత్రి మానుగుంట మహిధర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావులు సత్యనారాయణను అభినందించి దుశ్శాలువాలతో సత్కరించారు.

బియంఆర్‌ని సత్కరించిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి రూరల్, నవంబరు 30 ప్రభాతవార్త కావలి ఎమ్మెల్యే నివాసానికి విచ్చేసిన రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావుని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సత్కరించారు. కావలి పట్టణంలోని 8వ వార్డులో గురువారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి బీద మస్తాన్‌రావు విచ్చేశారు. ఈ సందర్భంగా బీద మస్తాన్‌రావును ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించి దుశ్శాలువాలతో సత్కరించారు. అలాగే మాజీ ఎయంసి చైర్మన్ దేవరాల సుబ్రమణ్యంను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, గౌడ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, మండల జెసిఎస్ కన్వీనర్ నాగన్నగారి శ్రీనివాసులు, వైసిపి నాయకులు దామిశెట్టి సుధీర్‌నాయుడు, సూరే శ్రీనివాసులురెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

శివాలయానికి మహర్ధశ

కోవూరు, నవంబరు30 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీకమాస గురువారం సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, దేవాలయం కార్యనిర్వాహణ అధికారి సుధాకర్‌తో కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆలయం చుట్టూ వర్షాకాలంలో భక్తులు ఇబ్బందులు పడకుండా తమ ట్రస్టు ద్వారా రూ. 10 లక్షల వ్యయంతో రేకులు వేయించేలా ప్రణాళికలు రూపొందిచడం జరిగిందన్నారు. త్వరలో ఈ పనులు ప్రారంభించి నూతన సంవత్సరం ప్రారంభంలోగా పనులు పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. రాధాకృష్ణారెడ్డిని.. ఆలయ ఈవో అభినందించారు.

దొంగ ఓట్లు బయట పడతాయనే భయంతోనే దాడులు

నెల్లూరు నవంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం నగర నియోజకవర్గంలో వైసీపీ నమోదు చేసుకున్న దొంగ ఓట్లు ఎక్కడ బయటపడతాయనే భయంతోనే, నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ మా టీడీపీ కార్యకర్తలపై దాడులు చేయిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఆరోపించాడు. గురువారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నగర నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో శ్రీనివాసులురెడ్డి సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఓటు వెరిఫికేషన్‌కి వస్తున్న మా కార్యకర్తల జోలికి వస్తే ఎదురుదాడికి దిగి, తరిమి తరిమి కొడతామని ఆయన హెచ్చరించాడు. అనిల్ రౌడీయిజం రోజురోజుకి మితిమీరిపోతున్నాయన్నారు. ఇంటింటికి వెళ్ళి ఓటర్ వెరిఫికేషన్ చేస్తే తప్పేంటని ఆయన ప్రశ్నించాడు. రాష్ట్రంలో ఎక్కడా అభ్యంతరం రావడంలేదని, నెల్లూరు సిటిలో మాత్రమే అనిల్ గూండాలు రెచ్చిపోతారని మండిపడ్డారు. టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఇక నుంచి యుద్ధం స్టార్ చేస్తామని కోటంరెడ్డి ఈ సమావేశంలో విజయభాస్కర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తుల బిక్షాటన

వింజమూరు, నవంబర్30,ప్రభాతవార్త : వింజమూరు మద్దూరు పాపిరెడ్డి నగర్‌లో వేదగాయత్రి అయ్యప్పస్వామి ఆలయంలో ని అయ్యప్ప భక్తులు గురువారం గ్రామ బిక్షాటన చేశారు. ట్రాక్టర్‌పై స్వామివారి చిత్రఒటాన్ని ఏర్పాటు చేసి యర్రబల్లిపాళెం నుండి ప్రధాన రోడ్డువెంబడి బంగ్లాసెంటర్ వరకు మాలధారణ గావించిన భక్తులు బిక్షాటన చేశారు. ఈ నేపథ్యంలో పలువురు భక్తులు బియ్యం కట్టలు, పప్పుదినుసులు , కూరగాయాలు అందజేసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ గురుస్వాములు గానుగపెంట రామకృష్ణారెడ్డి, మద్దూరి నారాయణరెడ్డి , ఆలా రమ ణయ్యలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అయ్యప్ప భక్తులచే ఊరిబిక్షాటన చేయడం తద్వారా వచ్చిన వస్తువులు, నగదుతో గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఆనవాయితీ అన్నారు.

చంద్రబాబుకే ఓటు అని చెప్పడం ఎంతో సంతోషం

నెల్లూరు నవంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం నారా చంద్రబాబునాయుడుకే మాఓటు వేస్తామని ప్రజలు చెప్పడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందని తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన ఆనందాన్ని వ్యక్తంచేశాడు. శ్రీధర్‌రెడ్డి చేపట్టిన ఒక్కడే ఒంటరిగా లక్షమందితో మాటామంతి కార్యక్రమాన్ని గురువారం నగరంలోని మద్రాసు బస్టాండు నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అందరిని పలకరిస్తూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరాడు.

జనం మెచ్చిన జననేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

కావలి, నవంబరు 30 ప్రభాతవార్త పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందరి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న జనం మెచ్చిన జననేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు, కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహిధర్‌రెడ్డి, కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 8వ వార్డులో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుటా డాక్టర్ బీద మస్తాన్‌రావు, మానుగుంట మహిధర్‌రెడ్డిలు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారులకు అందజేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసి ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలియజేయాలని కోరారు. 8వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ షాహుల్ ఆధ్వర్యంలో బీద మస్తాన్‌రావు, మానుగుంట మహిధర్‌రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలను గుర్రాలపై ఊరేగించి మేళతాళాలతో, బాణా సంచాల శబ్దాలు, పూలవర్షం మధ్య మధ్య భారీ స్వాగతం పలికారు. భారీ గజమాల వేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.ప్రతి ఇంటి వద్ద మహిళలు హారతులు పట్టి వారి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ బిసిలకు తెలుగుదేశం పార్టీ చేసిందేమి లేదన్నారు. బిసిలకు సముచిత స్థానం కల్పించిన ఏకైక పార్టీ సియం జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. దానికి ఉదాహరణ నేనేనని తెలిపారు. భారతదేశంలో ఎన్నడూ లేని విధంగా కొవిడ్ సమయంలో కూడా రాష్ట్రం మొత్తం 2 లక్షల 31 వేల కోట్ల రూపాయలు జమ చేసి వారి కుటుంబాల అభివృద్ధికి పాటుపడిన ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమ న్నారు.రానున్న ఎన్నికలలో కావలిలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, కందుకూరు ఎమ్మెల్యేగా మానుగుంట మహిధర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు.కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహిధర్‌రెడ్డి మాట్లాడుతూ టీ దుకాణాల వద్ద మాట్లాడే మాటలు నమ్మవద్దని ప్రజల గుండెల్లో సియం జగన్మోహన్‌రెడ్డి స్థానం పదిలంగా వుందన్నారు. రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విజయం తధ్యమన్నారు.రానున్న ఎన్నికలో 63 శాతం సియం జగన్మోహన్‌రెడ్డి చరిష్మా నడుస్తుందని రానురాను ఈ శాతం పెరిగి వైనాట్ 175 అని చెప్పారు.నిబద్ధతతో పనిచేస్తూ సైనికుల బలం క్షేత్ర స్థాయిలో వుండే వ్యక్తి సియం జగన్మోహన్‌రెడ్డి అని, పోటీ చేసే వ్యక్తులు అందరూ కూడా 34 శాతంలో వున్నారని తెలిపారు.66 శాతంలో జగన్మోహన్‌రెడ్డి వున్నారన్నారు. కావలి నియోజకవర్గ టిడిపి అభ్యర్ది ఎవరనేది ఇప్పటికి కూడా చెప్పుకునే పరిస్థితి లేదన్నారు.ఆ విధంగా రాష్ట్రంలో టిడిపి పరిస్థితి వుందని తెలిపారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో టిడిపి పార్టీని రాష్ట్రం నుండి తరిమి కొట్టి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. రామాయపట్నం కందుకూరు నియోజకవర్గంలో వున్నా కందుకూరు కంటే కావలికే ప్రయోజనమని తెలిపారు. కావలి ప్రాంత వాసులు కందుకూరు నియోజకవర్గంలో వున్నారని రానున్న ఎన్నికలలో కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహిధర్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కావలి నియోజకవర్గంలో నన్ను గెలిపించాలని కోరారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి బీద మస్తాన్‌రావు సహకారం అందించారన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో టిడిపి నాయకులు తెలుసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, దేవరాల సుబ్రమణ్యం యాదవ్, శ్రీరాంమాల్యాద్రి, నగళ్ళ శ్రీనివాస కిరణ్, కనమర్లపూడి నారాయణ, నల్లూరు వెంకట రమేష్, షేక్ ఖమర్‌బాబు, తిరివీధి ప్రసాద్, నాగాచారి, గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్,వేముల చెన్నకేశవులనాయుడు, కాటా శ్రీనివాసులురెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆస్తి తగాదాలతో మనస్థాపం చెంది వ్యక్తి మృతి

కావలి, నవంబరు 30 ప్రభాతవార్త కావలి పట్టణం చిరాతంవారి వీధిలోని జెకె ప్యారడైజ్ లాడ్జిలో గురువారం హైదరాబాద్‌కు చెందిన కొండా హరిప్రసాద్‌రెడ్డి(57) ఆస్తి తగాదాలతో మనస్థాపం చెంది ఉరివేసుకొని మృతి చెందినట్లు కావలి వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. హైదరాబాద్ జీడిమెట్లలోని సెయింట్ పీటర్స్ కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కొండా హరిప్రసాద్‌రెడ్డి, ఆయన భార్య జోష్నలు గత మూడు రోజుల క్రితం కావలి జనతాపేటలోని అత్త నివాసానికి వచ్చారు. గురువారం తెల్లవారుజామున హరిప్రసాద్‌రెడ్డి జెకె ప్యారడైజ్ లాడ్జికి వెళ్లాడు. పొలం, వ్యక్తిగత విషయాలలో మనస్థాపం చెంది లాడ్జీలో ఉరివేసుకొని మృతి చెందినట్లు మృతుని భార్య జోష్న రిపోర్టు మేరకు కావలి వన్‌టౌన్ సిఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు. సంఘటన స్థలాన్ని కావలి డిఎస్పీ వెంకట రమణ, వన్‌టౌన్ సిఐ శ్రీనివాసరావులు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకుతరలించారు.

ఎంపిడివో శ్రీదేవి పదవీ విరమణ సభలో జెడ్పీ చైర్మన్

అల్లూరు, నవంబరు 30 ప్రభాతవార్త అల్లూరు ఎంపిడివో శ్రీదేవి పదవీ విరమణ కార్యక్రమాన్ని గురువారం అల్లూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ పాల్గొన్నారు. తొలుత ఎంపిడివో కార్యాలయానికి విచ్చేసిన జెడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మను ఎంపిడివో కార్యాలయ సిబ్బంది, వైసిపి నాయకులు పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎంపిడివో శ్రీదేవిని అధికారులు, వైసిపి నాయకులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. 39 ఏళ్ళ పాటు అధికారిగా కొనసాగి ప్రజలకు, అధికారులతో సమన్వయంగా పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇవో చిరంజీవి, వైసిపి జిల్లా కమిటీ సభ్యులు నీలం సాయికుమార్, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, గుమ్మడి సురేంద్ర, నిమ్మల భాస్కర్, బత్తుల భక్తవత్సలరెడ్డి, కరేటి దైవాదీనం, దాసరి మల్లికార్జున, వైసిపి నాయకులు, ఎంపిడివో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్ వైకాపా నాయకులు అంతా ప్రజలకు అందుబాటులో ఉండండి

నెల్లూరు సిటీ,నవంబర్30,ప్రభాతవార్త వర్షభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో నెల్లూరు పార్లమెంట్,నెల్లూరురూరల్ నియోజకవర్గాల్లోని వైసీపీ నాయకులు,ప్రజాప్రతినిధులు,అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవ హరించాలని ఎంపీ ఆదాల సూచించారు. ఏ ప్రాంతంలోనైనా ఇబ్బందికర పరిస్థితులు ఉంటే వెంటనే అధికారులు,ఆయా ప్రాంతాల్లోని వైసీపీ నాయ కులకు ,ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని ఆదేశించారు.అన్ని కార్పొరేషన్ డివిజన్లో అన్ని గ్రామాల వైసీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ సహకారాలను ఆలస్యం లేకుండా చేయాలని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు.ముఖ్యంగా నియోజకవర్గంలో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించడం,లేదా అక్కడ ఎటువంటి సహాయ సహకారాలు అవసరమవుతాయో వాటిని వెంటనే అందించాలని అందుకు అవరసరమైన చర్యలను పార్టీ నాయకులు,జిల్లా యంత్రాంగం తగు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదాల ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు .ప్రజలకు ఏ చిన్నపాటి కష్టం రాకుండా ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలని ఎంపీ ఆదాల ఆదేశించారు.

అయ్యప్పఆలయంలో అన్నదానం

వింజమూరు,నవంబర్30,ప్రభాతవార్త : వింజమూరులోని గాయత్రీ దేవి ఆలయ ప్రాంగణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప భక్తులకు పల్లాల ప్రసాద్‌రెడ్డి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

భూ సర్వేతో గ్రామాలలో సమస్యలు పరిష్కారం

సీతారామపురం నవంబర్ 30 ప్రభాతవార్త జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న భూ సర్వేతో గ్రామాలలో నెలకొన్న భూ సమస్యలు,రైతుల మద్య తగాదాలు పరిష్కారం అవుతాయని తహసిల్దారు ఎంవికె. సుధాకర్‌రావు తెలిపారు. గురువారం సీతారామపురం మండలంలోని నారాయణమ్మ పేట రెవిన్యూ పరిధిలో జగనన్న భూ రక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామసభను ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాలలో రైతుల మద్య తగాదా లేకుండా భూ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని రైతులు వారి వద్ద ఉన్న ఆధారాలతో భూ సర్వే కార్యక్రమంలో అధికారులకు సూచిస్తే వాటిని పరిశీలించి రైతులకు హద్దులను కొలతలు వేసి త్వరలో భూ హక్కు పత్రాలను అందచేస్తామని అందువల్ల గ్రామాలలో రైతుల మద్య వివాదాలు లేకుండా ఉంటాయని అన్నారు.ఇప్పటికే నారాయణమ్మపేట ,దేవిశెట్టిపల్లి గ్రామాలలో సర్వే పూర్తి చేశామని అదే విధంగా గతంలో పండ్రంగి, సింగారెడ్డిపల్లి,గ్రామాలలో భూ సర్వే పూర్తి చేసి లబ్దిదారులకు దృవీకరణ పత్రాలను అందజేశామని అన్నారు. కాబట్టి రైతులు రెవిన్యూ సిబ్బందికి సహకరించి రీసర్వేలో పాల్గొని లబ్దిపొందాలని ఆయన కోరారు.

రైతన్నలకు సర్వహక్కులు కలిగించిన జగనన్న ప్రభుత్వం

వింజమూరు,నవంబర్30,ప్రభాతవార్త :రాష్ట్రంలో ఎన్నో ఏళ్ళుగా రైతన్నలు ఎదురుచూస్తున్న అసైన్‌మెంట్ భూములకు జగనన్న ప్రభుత్వం సర్వహక్కులు కల్పించిందని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం వింజమూరులోని విఆర్ ఫంక్షన్ ప్లాజాలో నిర్వహించిన పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 8338కుటుంబాలకు 17,151ఎకరాల భూములకు జగనన్న ప్రభుత్వం సర్వహక్కులు కల్పించిందని రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. 277మందికి 465.57ఎకరాల అసైన్‌మెంట్ భూమికి ప్రతిపాదనలు కలెక్టర్‌కు పంపామన్నారు. 2003సంవత్సరానికి ముందు 3725మంది రైతులకు ఇచ్చిన 9332.60ఎకరాల అసైన్‌మెంట్ భూములకు పట్టాలను పంపిణీ చేశారు. ఈనాం లాండ్స్ పార్ట్ -2కు సంబంధించి 175మందికి 835.40ఎకరాల రైతులు లబ్ధి పొందనున్నారన్నారు. చుక్కల భూములకు సంబంధించి 305మంది రైతులకు 484.30ఎకరాలకు పట్టాలు అందజేస్తారన్నారు. నోషనల్ ఖాతాలు కలిగిన 3650మంది రైతులకు 562.67 ఎకరాలకు హక్కులు కలుగుతాయన్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన 4 శ్మశానవాటికకు సంబంధించి 2.25ఎకరాలకు పట్టాలు పంపిణీ చేస్తారన్నారు.రెవెన్యూ రిజిస్ట్రర్‌లో పొరపాట్లు కలిగిన 202మంది రైతులకు సంబంధించిన 425.25 ఎకరాల భూమిని అందిస్తుందన్నారు. మండలంలోని 8838మంది లబ్ధిదారులకు 17151.07ఎకరాలు భూమికి సర్వహక్కులు కల్పించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో ఏ పార్టీ, ఏ ప్రభుత్వం చేయని సాహసోపేతమైన నిర్ణయంతో నేడు పేదవారి కళ్ళల్లో వెలుగులు నింపుతున్నారని రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. పేద ప్రజల కోసం శ్రమిస్తున్న జగనన్నను 2024ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో తనను 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.తహసిల్దార్ చొప్పారవీంద్రబాబు, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, సొసైటీ చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, వైసిపి మాజీ మండల కన్వీనర్ మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, యువ నాయకులు గణపం రమేష్‌రెడ్డి, మండలంలోని అన్ని పంచాయతీల వైసిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు .

కలువాయిలో ఎస్టీ గురుకుల పాఠశాలకు జగన్ ఆమోదం

నెల్లూరు సిటీ,నవంబర్30,ప్రభాతవార్త తాను బాధ్యతలు చేపట్టిన 10 నెలల కాలంలో గతంకన్నా మిన్నగా వెంకటగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని రామనారాయణరెడ్డిని సమన్వయ కర్తగా తొలగించిన అనంతరం అభివృద్ధి పనులు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో పారదర్శకంగా కొనసాగుతున్నాయని వెంకటగిరి వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు .గురువారం నగరంలోని పొదలకూరు రోడ్డు నందుగల పినాకిని గెస్ట్ హౌస్‌లో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటగి నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులను మీడియాకు వివరించారు.కుల,మత ప్రాంతాలకతీతంగా వెంకటగిరి పోలేరమ్మతల్లి జాతరను అంగరంగ వైభంవంగా జరిపించడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన 50రోజుల్లోనే పండుగ సజావుగా జరిగేలా చూసా మ న్నారు. నియోజకవర్గ పరిధిలో డక్కిలి బాలాయపల్లి,సైదాపురం తదితర మండలాల్లో ఆరు మండలాలకు 60లక్షల నిధులు కేటాయించి రోడ్లను వేయించే కార్యక్రమాన్ని శ్రీకారంచుట్టడం జరిగిందన్నారు.వెంకటగిరి పట్టణంలో సుమారు 2కిలో మీటర్లమేర సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశామన్నారు.తాగునీటి అవసరాల కోసం జలజీవన్ మిషన్ ద్వారా 110కోట్లు మంజూరు చేయించామన్నారు.నియోజకవర్గ పరిసరాల్లో 110ఎకరాలను గుర్తించి నగర వనంను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఇప్పటివరకు పదివేల ఐదువందలకు గాను పదివేల ప్లాట్లు పూర్తిచేశామని మిగిలినవి త్వరలోనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు ఏర్పాటు చేవామన్నారు.సైదాపురం అక్రమ మైనింగ్ పై ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన సామాధానం ఇస్తూ అక్రమ మైనింగ్‌ని అడ్డుకునేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని వారికి ఏది అవసరమైన తాను ముందుండి మైనింగ్ అడ్డుకుంటానని తెలిపారు.

సాగర్ వద్ద ఉద్రిక్తత దురదృష్టం

నెల్లూరు నవంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం నాగార్జునసాగర్ డ్యాం వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొనడం దురదృష్టకరమని భారతీయ జనతా పార్టీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాగర్ కుడికాలువ కింద సాగునీరు లేక రైతులు వేల ఎకరాలలో పంటలు వేయలేని పరిస్థితి నెలకొందన్నారు. జగన్ సర్కారు నుండి యుద్ధప్రాతిపదికన త్రాగునీరు విడుదల చేయడం రాజకీయ అంశంగా ఉందన్నారు. తెలంగాణలో ఎన్నికల జరుగుతున్న రోజే పోలీసుల సహాయంతో సాగర్ నుండి బలవంతంగా త్రాగునీరు విడుదల చేయాల్సిన వాస్తవ పరిస్థితులు లేవన్నారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల మూలంగా శ్రీశైలం-నాగార్జునసాగర్ డ్యాంలలో నీటి సంక్షోభం ఉందని తెలిపాడు. లోయర్ రిపేరియన్ రైట్స్ ప్రకారం దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కి ఉన్న నీటి హక్కులను కర్ణాటక హరించివేస్తోందని రమేష్ ఆరోపించాడు. జగన్‌కి చిత్తశుద్ధి ఉంటే కర్ణాటకపై ఒత్తిడి తెచ్చి ఆల్మట్టి డ్యాం నుంచి నీటిని విడుదల చేయించాలని భారతీయ జనతా పార్టీ నమామి గంగే రాష్ట్ర ప్రముఖ్ మిడతల రమేష్ ఆ ప్రకటనలో డిమాండ్ చేశాడు.

దళిత శంఖారావాన్ని విజయవంతం చేయండి

నెల్లూరు నవంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు నగరంలోని మినిబైపాస్‌రోడ్డులో తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయం సమీపంలో ఉన్న జిపిఆర్ గ్రాండ్‌లో నేడు శుక్రవారం నిర్వహిస్తున్న దళిత శంఖారావాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నావూరు శైలేంద్రబాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాకి ప్రసాద్, జిల్లా కార్యదర్శి కనపర్తి గంగాధర్‌లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఎస్